బాధితులకు రూ.10వేల సాయం

ఆర్థిక సాయం అందజేస్తున్న దృశ్యం

ప్రజాశక్తి-కొత్తపేట

అకాల వర్షం, ఈదురు గాలులు వల్ల మోడేకుర్రుకు చెందిన శీలం దుర్గారావు ఇంటిపై తాటి చెట్టు ఇంటిపై కప్పు పై పడటంతో ఇల్లు ధ్వంసమైంది.కూలీ పనులు చేసుకునే ఆ కుటుంబానికి ఉన్న చిన్న ఇల్లు ధ్వంసం కావడంతో ఇబ్బందులకు గురైయ్యారు. విషయము తెలుసుకున్న గ్రామానికి చెందిన నాని యువసేన సభ్యులు బాధితుని ఇంటి మరమ్మతుల నిమిత్తం రూ.10వేలు గురువారం అందించారు. కార్యక్రమం లో విశ్వనాధం చిన్ని, చింతపల్లి నాని, దొమ్మేటి భాస్కర్, వాసంసెట్టి మహా దేవ సాయి, పితాని రామకృష్ణ, చింతపల్లి చైతన్య, శీలం సుధీర్, చింతపల్లి రవి తదితరులు పాల్గొన్నారు.

విపత్తుల నుంచి పంట రక్షణ కోసమే

ముందస్తు సాగు

- బిసి సంక్షేమ శాఖ మంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ, హోం మంత్రి వనిత
- గోదావరి డెల్టా కాలువలకు నీరు విడుదల చేసిన మంత్రులు

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం ప్రతినిధి, ధవళేశ్వరం

ప్రకృతి విపత్తుల నుంచి పంటలను రక్షించుకోవడం కోసమే రాష్ట్ర ప్రభుత్వం ముందస్తు సాగుకు పిలుపునిచ్చిందని మంత్రులు చెల్లుబోయిన వేణుగోపాల కృష్ణ, తానేటి వనిత పేర్కొన్నారు. గురువారం ధవళేశ్వరంలోని కాటన్ బ్యారేజీ నుంచి తూర్పు, పశ్చిమ, సెంట్రల్ డెల్టా కాలువలకు వారు నీటిని విడుదల చేశారు. తొలుత గోదావరికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం స్విచ్ఛాన్ చేసి గేట్లను పైకిలేపి దిగువకు గోదావరి జలాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా మంత్రి చెల్లుబోయిన వేణుగోపాల కృష్ణ మాట్లాడారు. ప్రస్తుతం మూడు డెల్టాలకు 2వేల క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నామన్నారు. గతేడాది ముందుస్తు సాగును చేపట్టడం వల్ల సత్ఫలితాలు వచ్చాయన్నారు. ఇదే తరహాలో ఈ ఏడాదీ ముందస్తు సాగుకోసం నీటిని విడుదల చేశామన తెలిపారు. ముఖ్యమంత్రి రైతుల కోసం పలు పథకాలను అమలు చేస్తున్నారన్నారు. నాటి పాలకులు రూ.86,500 కోట్ల రుణమాఫీ చేస్తానని హామీ ఇచ్చి రూ.15 వేల కోట్లు మాత్రమే మాఫీ చేసి చేతులు దులుపుకుందన్నారు. తమ ప్రభుత్వ హయాంలో రైతు భరోసాగా రూ.30,600 కోట్లు రైతుల ఖాతాలకు జమ చేశామన్నారు. రైతు సంక్షేమ ప్రభుత్వం అనడానికి ఇదే నిదర్శనమన్నారు. జగన్ అధికారంలోకొచ్చిన నాటి నుంచి అన్ని రిజర్వాయర్లు నీటితో కలకలలాడుతున్నాయన్నారు.

హోం మంత్రి తానేటి వనిత మాట్లాడుతూ వ్యవసాయాన్ని పండుగా చేసిన ఘనత సిఎం జగన్‌కే దక్కుతుందన్నారు. ముందుస్తుగా నీటిని విడుదల చేయడం వల్ల సకాలంలో విత్తనాలు వేసేందుకు రైతులకు ఆస్కారం ఏర్పడిందన్నారు. తమ ప్రభుత్వ హయాంలో ఆర్‌బికెల ద్వారా రైతులకు సాంకేతికపరమైన శిక్షణ అందిస్తున్నామని తెలిపారు. సిఎం జగన్ ముందుచూపు వల్లే

గోదావరిపూజలు చేస్తున్న కలెక్టర్, మంత్రులు, ఎంఎల్‌ఎ

సకాలంలో సాగునీరు అందించడం సాధ్యమైందన్నారు. ఎంపీ భరత్ మాట్లాడుతూ ఎంపీ భరత మాట్లాడుతూ రైతుల సమస్యలు, వారి కష్టాలు పూర్తిగా తెలిసిన నేత సిఎం జగన్ అన్నారు. రైతాంగానికి అన్ని విధాలా సిఎం జగన్ అండగా ఉన్నారన్నారు. కలెక్టరు కె.మాధవీలత మాట్లాడుతూ ముందస్తు సాగుకోసం ఇప్పటికే ఇరిగేషన్, రెవెన్యూ, వ్యవసాయ శాఖ అధికారులతో కూడిన సమన్వయకమిటీలను వేశామన్నారు. నీటి విడుదలకు అనుగుణంగా కార్యచరణ సిద్ధం చేశామని, రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. తొలుత మంత్రులు కాటన్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్ఎలు జక్కంపూడి రాజా, తలారి వెంకట్రావు, డిసిసిబి చైర్మన్ ఆకుల వీర్రాజు, ఇరిగేషన్ సిఇ ఆర్.సతీష్‌కుమార్, ఎస్ఇ జి.శ్రీనివాసరావు, జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ బూరుగుపల్లి సుబ్బారావు, సభ్యులు కె.తేజ, స్థానిక ప్రజాప్రతినిధులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

కాటన్ బ్యారేజీ నుంచి డెల్టా కాలువలకు విడుదలవుతున్న గోదావరి జలాలు

కాలువలకు నీరు విడుదల

ఆత్రేయపురం జిల్లాలోని డెల్టా కాలువలకు సాగునీటిని గురువారం విడుదల చేశారు తొలుతగా ధవళేశ్వరం వైపున తూర్పు డెల్టా కాలువకు బొబ్బర్లంక వద్ద మధ్య డెల్టా కాలువకు పశ్చిమ డెల్టాకు సంబంధించి విజ్జేశ్వరం వద్ద ప్రధాన కాలువలకు శుక్రవారం నీటిని విడుదల చేశారు. ఇరిగేషన్ ఎఇ పిల్ల సత్యనారాయణ గోదావరి ప్రత్యేక పూజలు చేసిఅనంతరం సంబంధిత అధికారులు స్విచ్ ఆన్ చేసి నీటిని విడుదల చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బొబ్బర్లంక వద్ద మధ్య డెల్టా కు 50 క్యూసెక్కులు నీటిని విడుదల చేశారన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈనెల 10 నుంచి పూర్తిస్థాయిలో సాగునీరు అందిస్తామన్నారు. లొల్ల లాకులు అభివృద్ధి చేసేందుకు రూ.57 కోట్లతో ప్రతిపాదనలు రూపొందించి ప్రభుత్వానికి నివేదించామన్నారు. కార్యక్రమంలో సూపరింటెండెంట్ చిక్కాల బ్రహ్మాజీరావు, ఇరిగేషన్ సిబ్బంది ఉన్నారు .

లబ్ధిదారులకు చెక్కు అందజేస్తున్న కలెక్టర్, ఎంపీ, ఎంఎల్‌ఎలు, ఎంఎల్‌సి

రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

- కొత్తపేట ఎంఎల్‌ఎ చిర్ల జగ్గిరెడ్డి
- లబ్ధిదారులకు వైఎస్ఆర్ రైతు భరోసా-పిఎం కిసాన్ చెక్కు అందజేత

ప్రజాశక్తి-రావులపాలెం

రైతు సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం వివిధ సంక్షేమ పథకాలు అమలు చేస్తోందని ప్రభుత్వ విప్, కొత్తపేట ఎంఎల్‌ఎ చిర్ల జగ్గిరెడ్డి అన్నారు. గురువారం ఉదయం వైయస్ఆర్ రైతు భరోసా-పీఎం కిసాన్ పథకం ద్వారా రైతులకు ఈ ఖరీఫ్ సీజన్ లో పంట పెట్టుబడికి మొదట విడత సహాయం కింద ఒక్కొక్క రైతుకు రూ.7500 సిఎం జగన్ కర్నూలు జిల్లా పత్తికొండ నుంచి బటన్ నొక్కి రైతుల ఖాతాల్లోకి జమ చేశారు. డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లాస్థాయి కార్యక్రమాన్ని రావులపాలెంలోని మల్లిడి కంకిరెడ్డి కన్వెన్షన్ హాల్లో ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో వైయస్ఆర్ రైతు భరోసా- పీఎం కిసాన్ పథకం కింద ఈ ఖరీఫ్ సీజన్ లో పంట పెట్టుబడి కి మొదటి విడత సహాయానికి సంబంధిన చెక్కును కొత్తపేట ఎంఎల్‌ఎ జగ్గిరెడ్డి, రాజ్యసభ ఎంపీ సుభాష్ చంద్రబోస్, జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా, ఎంఎల్‌సి బొమ్మి ఇజ్రాయేల్, పి.గన్నవరం కొండేటి చిట్టిబాబులతో కలిసి లబ్ధిదారులకు అందించారు. కొత్తపేట ఎంఎల్‌ఎ చిర్ల జగ్గిరెడ్డి మాట్లాడుతూ జిల్లా అంతటా 1,61,386 రైతు కుటుంబాలకు రైతు భరోసా కింద రూ.89.92 కోట్లు, పిఎం కిసాన్ కింద రూ.31.37 కోట్లు మొత్తం మీద రూ.121.29 కోట్ల లబ్ధి చేకూరిందని తెలిపారు. ఈ సంవత్సరం ఏప్రిల్-మే నెల లో కురిసిన అకాల వర్షాల కారణంగా 33 శాతం కన్నా ఎక్కువ వరి పంట నష్టపోయిన రైతులకు ఇన్పుట్ సబ్సిడీ కింద జిల్లాలో 37.26 హెక్టార్ల లో పంట నష్టానికి 76 మంది రైతులకు రూ.5,58,900 విడుదల చేశామన్నారు. రాజ్యసభ ఎంపీ పిల్లి సుభాష్ చంద్రబోస్ మాట్లాడుతూ జిల్లాలో కౌలు రైతులకు బ్యాంకులు రూ.లక్ష వరకు వ్యక్తిగత రుణ మంజూరు చేసేలా ఒక పైలట్ ప్రాజెక్టును అమలు చేస్తున్న జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లాను కొనియాడారు. జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా మాట్లాడుతూ దేశంలో అమలవుతున్న పథకాలలో వైయస్సార్ రైతు భరోసా పిఎం కిసాన్ పథకం అత్యుత్తమ పథకమన్నారు. పి.గన్నవరం ఎంఎల్‌ఎ కొండేటి చిట్టిబాబు మాట్లాడారు. జిల్లాలో ఎప్పటినుంచో వ్యవసాయం చేస్తూ ఆదర్శంగా నిలిచిన కొంతమంది రైతులను సన్మానిం చారు. ఈ కార్యక్రమంలో అమలాపురం అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ డేవిడ్ రాజు , రాష్ట్ర అగ్రి మిషన్ సభ్యులు జిన్నూరి రామారావు, డాక్టర్ వైఎస్ఆర్ హార్టికల్చర్ యూనివర్సిటీ బోర్డు సభ్యులు జిన్నూరి వెంకటేశ్వరరావు, కొత్తపేట ఆర్‌డిఒ ఎం.ముక్కంటి, జెడ పిటిసి సభ్యులు కుడుపూడి శ్రీనివాసరావు, గూడపాటి రమాదేవి, బోనం సాయిబాబు, తోరాటి సీతా మహాలక్ష్మి, ఎంపిపిలు కర్రి లక్ష్మీ వెంకట నాగదేవి, కుండా అన్నపూర్ణ, మార్గాన గంగాధరరావు, తోరాటి లచ్చన్న, వైసిపి మండల కన్వీనర్లు దొమ్మేటి అర్జున రావు, ముత్యాల వీరభద్రరావు, కనుమూరి శ్రీనివాసరాజు, తమ్మన శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఐక్య పరిరక్షణ సమితి ఏర్పాటు

ప్రజాశక్తి-అమలాపురం

సమస్యల పరిష్కారం కోసం డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా ఐక్య పరిరక్షణ సమితి' ని ఏర్పాటు చేసినట్లు సమితి గౌరవ అధ్యక్షులు కెబిఆర్.నాయుడు తెలిపారు. గురువారం తన స్వగృహంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కోటిపల్లి రైల్వే లైన్ నిర్మాణం కోసం పరిరక్షణ సమితి కృషి చేస్తుందన్నారు. దీనిలో భాగంగా బుధవారం రాష్ట్ర విద్యుత్ శాఖా మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని విజయవాడలో కలిసి కోటిపల్లి రైల్వే లైన్ నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వ వాటా నిధులు విడుదల చేసే విధంగా సిఎంకు తెలియజేయాలని తాము కోరామ న్నారు. అలాగే రైల్వే లైన్ కు భూసేకరణ త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని మంత్రి పెద్దిరెడ్డికి విజ్ఞప్తి చేశామన్నారు. ధరల పతనంతో ఆర్థిక ఇబ్బందులలో ఉన్న కోనసీమ కొబ్బరి రైతులను ఆదుకోవాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఇకపై తాము జిల్లాలో ఏ సమస్యపై అయినా తమ ఐక్య పరిరక్షణ సమితి పోరాడుతుందని నాయుడు తెలిపారు. సమావేశంలో ఐక్య పరిరక్షణ సమితి అధ్యక్షుడు నల్లా విష్ణుమూర్తి, మాజీ ఎంపి ఎజెవిబి మహేశ్వరరావు, వంటెద్దు బాబి, నల్లా పవన్, యార్లగడ్డ రవీంద్ర, పత్తి దత్తుడు, దేవరపల్లి రాజేంద్రప్రసాద్, రెడ్డిబాబు, మొల్లేటి వెంకటేశ్వరరావు, కుడుపూడి శ్రీనివాసరావు, అయ్యల భాస్కరరావు, గుత్తాల డీన్ బాబు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న నాయుడు

కార్యక్రమంలో పాల్గొన్న ఎంఎల్‌ఎ వరప్రసాదరావు

తాటిపాకలో వెల్‌నెల్ సెంటర్ ప్రారంభం

ప్రజాశక్తి-రాజోలు

తాటిపాక గ్రామంలో రూ.17 లక్షలవ్యయంతో నిర్మించిన వెల్నెస్ సెంటర్ను రాజోలు ఎంఎల్‌ఎ రాపాక వరప్రసాదరావు గురువారం ప్రారంభించారు. ప్రజలకు ఆరోగ్యాన్ని అందించేందుకే సిఎం జగన్ ప్రతి సచివాలయం పరిధిలో వెల్నెస్ సెంటర్లు ఏర్పాటు చేశారన్నారు. వెల్నెస్ సెంటర్ల ద్వారా ప్రజల ఆరోగ్య సమస్యలు పరిష్కరించుకుని ఆరోగ్యంగా ఉండేందుకు ఉపయోగ పడతాయని ఎంఎల్‌ఎ వరప్రసాదరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కోటిపల్లి రత్నమాల, ఎంపిపి కేతా శ్రీనివాస్, జెడ్‌పిటిసి సభ్యురాలు మట్టా శైలజ పలువురు పాల్గొన్నారు.

4 వేల మందికి అన్నదానం

ప్రజాశక్తి-మండపేట

స్థానిక తర్వాణి పేటలోని షిర్డీ సాయి మందిర ఆవరణలో షిరిడి సాయిబాబా 18వ వార్షికోత్సవం గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ వ్యవస్థాపకులు కాసా నాగేశ్వరరావు, ఆలయ కమిటీ నిర్వాహకులు గుండు వీర తాతరాజుల ఆధ్వర్యంలో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు ఈ సందర్భంగా నాలుగు వేల మందికి అన్నదానం చేశారు. ఆలయ కమిటీ, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు

కార్టూ'నిజం'

దానికా కారణం మేం యజ్ఞాలు, యాగాలు... హోమాలు, పూజలు చేయించడమే..!

సమస్యలపై ఉద్యోగుల రిలే దీక్షలు

ప్రజాశక్తి-రామచంద్రపురం

రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సంఘం నాయకులు డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయ, అవుట్సోర్సింగ్, పెన్షనర్ల కు ప్రతి నెల ఒకటో తేదీనే జీతాలు చెల్లించేలా చట్టం చేయాలని, కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని, సిపిఎస్ రద్దు చేస్తూ పెన్షన్ సౌకర్యం కల్పించాలని తదితర 26 డిమాండ్లతో కూడిన సమస్యలపై ప్రభుత్వ ఉద్యోగులు వైద్యులు గురువారం రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. రామచంద్రపురం మున్సిపల్ కార్యాలయం ఎదురుగా రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో రిలే దీక్షలు జరిగాయి. కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షులు పి.సుబ్బా రాయుడు, ప్రధాన కార్యదర్శి ఎస్.ఆదిలక్ష్మి, జిల్లా అసోసియేట్ ప్రెసిడెంట్ ఎం.బాపూజీ ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడుతూ సిపిఎస్ రద్దు చేయాలని, ఒకటో తేదీ జీతాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. తాలూకా యూనిట్ అధ్యక్షులు వైఎస్ఆర్ మూర్తి, అసోసియేట్ అధ్యక్షులు ఏరియా ఆస్పత్రి వైద్యులు ప్రవీణ్, కార్యదర్శి ఈశ్వరరావు, ఉపాధ్యక్షులు కమల్ భగవాన్, కోశాధికారి సత్యనారాయణ, సంఘీభావంగా మండపేట తాలూకా యూనిట్ అధ్యక్షుడు పి.సురేష్, అమలాపురం తాలూకా అధ్యక్షులు ఎం.మధు, విఆర్‌ఒల సంఘం నాయకులు పి.విష్ణుమూర్తి, సురేష్, సత్యవతి, కె.గంగవరం నాయకులు బెరద పట్టాభి, కొమ్ము వెంకటేశ్వర్లు, పెన్షనర్ల సంఘం నాయకులు కామేశ్వరరావు, గొల్లపల్లి కష్ణ, ట్రెజరీ నాయకులు బషీర్, పారిశుద్ధ్య కార్మికుల సంఘం నాయకులు అన్నవరం, సచివాలయం ఉద్యోగుల సంఘం నాయకులు ఉమా శాంతకుమారి తదితరులు పాల్గొన్నారు.

రిలే నిరాహార దీక్షలు చేస్తున్న ఉద్యోగులు

దేవుడు కాలనీ అభివృద్ధికి కృషి

ప్రజాశక్తి-మండపేట

మండలంలోని ఏడిద గ్రామంలో దేవుడు కాలనీ అభివృద్ధికి కృషి చేస్తానని ఎంఎల్‌సి తోట త్రిమూర్తులు అన్నారు. కాలనీలో ఇళ్లపై ఉన్న విద్యుత్ లైన్లు తొలగింపునకు గడప..గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో స్థానికుల నుంచి వచ్చిన వినతి అందాయి. ఈ మేరకు గురువారం ఆయన సర్పంచ్ బూరిగ ఆశీర్వాదం, వైస్ ఎంపిపి పసుమర్తి నాగేశ్వరరావు, విద్యుత్ శాఖ ఉమ్మడి జిల్లాల ఎస్ఇ టివివిఎస్ఎన్.మూర్తితో కలిసి ఆయన కాలనీని పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ త్వరితన విద్యుత్ లైన్ల మార్పు పనులు చేపట్టాలన్నారు. అంతేకాకుండా గ్రామంలోని ఎస్‌సి కాలనీలో లోవోల్టేజి సమస్య పరిష్కారంలో భాగంగా అదనంగా మరో ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేయాలని సూచించారు. ఆయన వెంట విద్యుత్ శాఖ డిఇ దాట్ల శ్రీధర్ వర్మ, ఎడి జి.తిరుమలరావు, వైసిపి నాయకులు వల్లూరి రామకృష్ణ, పలివెల సుధాకర్, చంద్రమళ్ల బులివీర్రాజు తదితరులు ఉన్నారు.

మండపేట సమస్యల పరిష్కారమే లక్ష్యంగా గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఎంఎల్‌సి తోట త్రిమూర్తులు అన్నారు. గురువారం సాయంత్రం మండలంలోని ఏడిద సావరంలో జరిగిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ అందిస్తున్న పథకాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఎంఎల్‌సి తోట మాట్లాడుతూ పేద బడుగు బలహీన వర్గాల సంక్షేమానికి ప్రభుత్వం నిరంతరం పాటుపడుతుందన్నారు. గ్రామ సర్పంచ్ బూరిగ ఆశీర్వాదం అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో వైస్ ఎంపిపి పసుమర్తి నాగబాబు, గ్రామ కమిటీ అధ్యక్షుడు పలివెల సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ శాఖ అధికారులతోమాట్లాడుతున్న ఎంఎల్‌సి తోట

'ఉపాధి' మస్తర్ల తనిఖీ

ప్రజాశక్తి-ఉప్పలగుప్తం

మండలంలోని పలు గ్రామాల్లో జరుగుతున్న ఉపాధి పనులను ఎంపిడిఒ కెఎస్.గౌరీ కుమారి, ఉపాధి ఎపిఒ వి.రాజామణిలు గురువారం పరిశీలించారు. పనుల వద్ద ఉపాధి కూలీల హాజరు (మస్తర్)లను వారు తనిఖీ చేశారు. వేసవిలో కూలీలకు కల్పిస్తున్న ఉపాధి పనులను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఉపాధి కూలీలకు రెండు పూటలా పని కాకుండా ఒక పూట పని విధానాన్ని కొనసాగించాలని ఈ సందర్భంగా పలువురు ఉపాధి కూలీలు అధికారులను కోరారు. ఉపాధి టెక్నికల్ అసిస్టెంట్లు ఎం.దేవి పార్వతి,నాని లు ఉన్నారు.

మస్తర్లను తనిఖీ చేస్తున్న ఎంపిడిఒ

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ప్రజాశక్తి-ఆత్రేయపురం

400 కెవి.టవర్ లైన్ నిర్మాణ పనులు జరుగుతున్న కారణంగా మండలంలోని అన్ని గ్రామాలకు శుక్రవారం విద్యుత్ సరఫరా నిలుపుదల చేస్తున్నట్లు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీ ఎం రవికుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలుపుదల చేస్తున్నట్లు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎం.రవికుమార్ తెలిపారు. వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు

శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించాలి

ప్రజాశక్తి-అమలాపురం

శాస్త్రీయ దృకథాన్ని ప్రజల్లో పెంపొందించాలని జన విజ్ఞాన వేదిక నాయకులు పిలుపునిచ్చారు. జనవిజ్ఞాన వేదిక (జెవివి) డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కార్యవర్గ సమావేశం జిల్లా గౌరవ అధ్యక్షులు డాక్టర్ ఈ.ఆర్. సుబ్రహ్మణ్యం అధ్యక్షతన గురువారం స్థానిక ఎంప్లాయిస్ హోస్‌లో జరిగింది.జిల్లావ్యాప్తంగా అన్ని మండలల్లోను జెవివి సభ్యత్వ క్యాంపెయిన్ ఈ నెలలో చేపట్టాలని, మండల, పట్టణ కమిటీల సమావేశాలు జూలైలోనూ, జిల్లా మహాసభ ఆగస్టులోను నిర్వహించాలని జిల్లా కమిటీ తీర్మానించింది.రాష్ట్ర కమిటీ నిర్ణయం మేరకు రాష్ట్ర మహాసభ సెప్టెంబర్ 9, 10 తేదీల్లో చీరాలలో నిర్వహిస్తున్నట్లు జెవివిఇ జిల్లా కార్యదర్శి, రాష్ట్ర కమిటీ సభ్యులు కెవివి.సత్యనారాయణ చెప్పారు. ప్రజల కోసం సైన్స్, ప్రగతి కోసం, స్వావలంబన కోసం సైన్స్ అనే నినాదాలతో జెవివి 35 ఏళ్లుగా పనిచేస్తుందని, జెవివి లో సభ్యులుగా చేరాలన్నారు. ఈ మేరకు పోస్టర్ ఆవిష్కరించారు. సమావేశంలో జిల్లా జెవివి గౌరవ అధ్యక్షులు డాక్టర్ ఇఆర్. సుబ్రహ్మణ్యం, కార్యదర్శి కెవివి.సత్యనారాయణ, బియస్.వెంకటేశ్వరరావు, అబ్బిరెడ్డి రామకష్ణ, కాజా మొహినుద్దిన్, కెవి.రమణ, డాక్టర్ బి.రాంప్రసాద్, త్రినాథకుమార్ తదితరులు పాల్గొన్నారు.

పోస్టర్ ఆవిష్కరిస్తున్న జెవివి నాయకులు తదితరులు

శిథిలావస్థలో రిజిస్ట్రేషన్ కార్యాలయం

ప్రజాశక్తి-రామచంద్రపురం

ప్రభుత్వానికి అధిక ఆదాయం తెచ్చిపెట్టే శాఖలలో స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ ఒకటి, నిధులు ఉన్నప్పటికీ, గత 30 ఏళ్లుగా పట్టణంలో గల రిజిస్ట్రేషన్ కార్యాలయం శిథిలా వస్థితిలో ఉంది. రామచంద్రపురం సబ్ రిజిస్ట్రర్ కార్యాలయము ఎన్నో ఏళ్లుగా ఎన్ని ప్రభుత్వాలు మారినా, పాలకులు పట్టించుకోలేదు. ప్రస్తుతం రిజిస్ట్రేషన్ కార్యకలాపాలు అద్దెభవనాలలోనే కొనసాగుచున్నవి. రామచంద్రపురం పట్టణంతో పాటు, సుమారు 30 పరిసర గ్రామాలకు సంబం ధించిన ఆస్తుల తాలూకా క్రయవిక్రయాలు జరిగే సబ్ రిజిస్టార్ వారి కార్యాలయ నూతన భవనమును, నిర్మించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉంది. గత భవనం పూర్తిగా శిథిలమైన దానిని పట్టించుకోకపోవడంతో పలువురు విమర్శిస్తున్నారు ప్రస్తుతం పురాతన పాడుబడిన భవనం లా రిజిస్ట్రేషన్ పాత కార్యాలయం కనిపిస్తుంది. ప్రజలకు ఉపయోగపడే ఈ కార్యాలయం ఆధునికరించి వినియోగంలోకి తీసుకు రావాలని ప్రజలు కోరుతున్నారు.

పాడైపోయిన రిజిస్ట్రేషన్ కార్యాలయం ఇదే

టిడిపి మ్యానిఫెస్టో ప్రకటనపై హర్షం

ప్రజాశక్తి-కొత్తపేట

ఇటీవల జరిగిన మహానాడులో సంవత్సరానికి రైతులకు రూ.20 వేలు అందిస్తామని టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు మ్యానిఫెస్టోలో ప్రకటించడం పట్ల కొత్తపేట మండల టిడిపి నాయకులు హర్షం వ్యక్తంచేశారు. కొత్తపేటలో గురువారం మండల టిడిపి నాయకులు ఆధ్వర్యంలో రైతులు చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు..ఈ వారు మాట్లాడుతూ రాష్ట్రంలో రైతులకు భరోసా కలిస్తుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ అస్తవ్యస్త విధానాల వల్ల రైతులు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. టిడిపి రైతుల ప్రయోజనాలు కాపాడుతుందని వారు ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మండల తెలుగు రైతు అధ్యక్షుడు చోడపనేది భాస్కర్ రావు, ముత్యాల బాబ్జి, బూసి జయ లక్ష్మీ భాస్కర రావు, గుబ్బల మూర్తి, బీర ఇస్సక్,ముద్రగడ సుబ్బారావు, దేవఫాటి భాస్కర రావు, బూసి విష్ణు, వాసంశెట్టి సత్య నారాయణ, కాశీ ధన రాజు తదితరులు పాల్గొన్నారు.

అక్రమ వసూళ్లపై చర్యలకు డిమాండ్

ప్రజాశక్తి-రాజోలు

తమ సొంత పొలంలో మట్టి పనులు చేసుకుంటున్న రైతులను ట్రాక్టర్ యజమానులను బెదిరించి అక్రమంగా డబ్బులు వసూలు చేస్తున్న మైనింగ్ మాఫియాపై చర్యలు తీసుకోవాలని రాజోలు పిఎసిఎస్ మాజీ అధ్యక్షుడు జనసేన పార్టీ నాయకులు మేకల ఏసు బాబు డిమాండ్ చేశారు. ఆయన విలేకరులతో పంట కాలువలకు నీటి విరామం ప్రకటించిన నేపథ్యంలో పంట పొలాలను చదును చేసుకునే నిమిత్తం అక్కడికక్కడే ట్రాక్టర్ల ద్వారా మట్టిని తమ పొలాల్లోకి తరలిస్తుండగా మైనింగ్ అధికారుల పేరుతో ఒక మాఫియా బృందం తప్పుడు జిఒ కాపీలను సృష్టించి రైతులను, ట్రాక్టర్ యజమానుల నుంచి డబ్బులు వసూలు చేస్తున్నారని మండిపడ్డారు. ట్రాక్టర్ యజమాని మండ బుజ్జి మాట్లాడుతూ తన సొంత పొలంలో మట్టి పనులు చేస్తుండగా పోలీసులు తనను అక్రమంగా నిర్బంధించి ట్రాక్టర్లను పోలీస్ స్టేషన్ కు తరలించారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో బిజెపి నాయకుడు గొల్లమందల నిరంజన్ రావు మంగెన హైమావతి, బందెల రత్న రాజు తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీలకు వేతనాలు చెల్లించాలని డిమాండ్

ప్రజాశక్తి-మండపేట

కె.కృష్ణవేణి

అంగన్‌వాడీ వర్కర్లకు మూడు నెలలుగా బకాయి పడ్డ వేతనాలను తక్షణం చెల్లించాలని సిఐటియు జిల్లా కార్యదర్శి కె.కృష్ణవేణి, అంగన్‌వాడీ నాయకులు బేబీ, రాణిలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం వారు 'ప్రజాశక్తి'తో మాట్లాడుతూ చాలీచాలని వేతనాలతో బతుకుతున్న అంగన్‌వాడీలకు మూడు నెలలుగా వేతనాలు చెల్లించకపోవడం దారుణమన్నారు. జిల్లా వ్యాప్తంగా సుమారు 1759 అంగన్‌వాడీ కేంద్రాలు ఉండగా వీటిలో 3340 మంది కార్యకర్తలు పనిచేస్తున్నారని, మరో 89 మినీఅంగన్ వాడీ కేంద్రాలు ఉన్నాయన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లడానికి కీలక పాత్ర పోషిస్తున్న అంగన్ వాడీలకు మాత్రం సక్రమంగా వేతనాలు చెల్లించకపోగా ఒక వైపు ఫుడ్ కమిషనర్ వేధింపులు మరొక వైపు మెనూ ప్రకారం వం డాలంటే నెలలు తరబడి బిల్లులు చెల్లించలేని పరిస్థితి ఉందన్నారు. ఇప్పటికే 2017 నుంచి పెండింగ్ లో ఉన్న టిఏ బిల్లులు చెల్లింపులు జరగలేదన్నారు. ఒకటో తేదీ నాటికి ప్రతినెలా వేతనాలు చెల్లిస్తానన్న సిఎం జగన్ ఏమైందని ఆమె ప్రశ్నించారు. తక్షణం వేత నాలు చెల్లించాలని ఆమె ప్రభుత్వాన్ని కోరారు.

తాతపూడిలో వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం

76 మందికి వైద్య సేవలు

ప్రజాశక్తి-కపిలేశ్వరపురం

మండలంలోని తాతపూడి గ్రామంలో అంగర పిహెచ్‌సి వైద్యాధికారులు డాక్టర్ డి.రత్నకుమారి, డాక్టర్ అనూష ప్రియాంక అధ్వర్యంలో గురువారం 76 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఫ్యామిలీ ఫిజీషియన్ కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన వైద్య శిబిరంలో ఫ్యామిలీ డాక్టర్ అనూజ ప్రియాంక మాట్లాడుతూ గర్భిణులు, బాలింతలను, షుగర్ పేషంట్లను, వద్ధులకు శస్త్ర చికిత్సలు జరిపి, లేవలేని స్థితిలో ఉన్న వారి ఇంటికి వెళ్లి వారికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేయనున్నట్లు తెలిపారు. గర్భిణులు, వద్ధులు, బాలింతలకు కార్యక్రమ ప్రాముఖ్యతను హెల్త్ఎడ్యుకేటర్ బి.రామారావు వివరించారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్లు పి.సురేష్, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి
www.prajasakti.com

నేరాలు ఘోరాలు

రెండు బస్సులు ఢీకొని పలువురికి గాయాలు

ప్రజాశక్తి-మండపేట

మండలంలోని ద్వారపూడి-సామర్లకోట కెనాల్ రోడ్డులోని జెడ్.మేడపాడు వంతెన సమీపంలోని పెట్రోల్ బంక్ వద్ద గురువారం రాజమహేంద్రవరం నుంచి కాకినాడ, కాకినాడ నుంచి రాజమహేంద్రవరం వెళుతున్న ఆర్‌టిసి బస్సులు ఎదురెదురుగా ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో ఇద్దరికి తీవ్ర గాయాలు కాగా పలువురి ప్రయాణికులకు స్వల్ప గాయాలయ్యాయి. రోడ్డుకి ఇరువైపులా ఉన్న గోతులను తప్పించే ప్రయత్నంలోనే ఈ ప్రమాదం జరిగిందని ఆర్‌టిసి అధికారులు చెబుతున్నారు. ప్రమాదంలో రెండు బస్సుల ముందు భాగాలు ధ్వంస మయ్యాయి. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మండపేట రూరల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ప్రమాదం కారణంగా ఇరువైపులా ట్రాఫిక్ నిలిచిపోవడంతో ప్రయాణికులు ఇబ్బందులు పడ్డారు.

మద్యం కేసులో నిందితునికి 15 రోజుల రిమాండ్

ప్రజాశక్తి-కాట్రేనికోన

మద్యం కేసులో నిందితునికి ముమ్మిడివరం జెఎఫ్‌సిఎం కోర్టు గురువారం రిమాండ్ విధించింది. పోలీసులు వివరాలు ఇవి.. మండల పరిధిలోని పల్లం గ్రామంలో మద్యం అమ్మకాలపై వచ్చిన సమాచారం మేరకు కాట్రేనికోన ఎస్ఐ శ్రీనివాస్ ఆధ్వర్యంలో సోదాలు నిర్వహించారు. కాటం సత్యానందం నుంచి 29 సీసాల యానాం మద్యం, 33 బీరు సీసాలతో పాటు రూ.21,400 నగదును స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశారు. నిందితుడిని రిమాండ్ కోసం ముమ్మిడివరం జెఎఫ్‌సిఎం కోర్టుకు పంపగా నిందితునికి 15 రోజులు రిమాండ్ విధించినట్లు ఎస్ఐ తెలిపారు.

మల్లవరంలో ఆభరణాల చోరీ

ప్రజాశక్తి-చాగల్లు

మల్లవరంలో లక్కంసాని శ్రీనివాసరావు ఇంటిలో బంగారు ఆభరణాల చోరీ జరిగినట్లు గురువారం ఫిర్యాదు చేసినట్లు ఎస్ఐ సిహెచ్‌వి.రమేష్ తెలిపారు. గత నెల 13న పాలకొల్లు తన బంధువులు ఇంటికి వెళ్లగా తన చిన్నమ్మ ఫోన్ చేసి మీ ఇంట్లో దొంగతనం జరిగినట్లు తెలిపిందన్నారు. దీంతో శ్రీనివాసరావు పాలకొల్లు నుండి తన గ్రామం మల్లవరం వచ్చి చూడగా తన ఇంటి తాళాల బద్దలు కొట్టి తన బెడ్ రూమ్ లో ఉన్న బంగారం నల్లపూసలు తాడు, నక్లెస్, ఉంగరం, సూత్రాలు, చెవి దిద్దులు, రూపులు, వెండి వస్తువులు పోయినట్లు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

నేడు ప్రభుత్వ ఉద్యోగుల దీక్ష

ప్రజాశక్తి-పెద్దాపురం

ఈ నెల 2న సమస్యల పరిష్కారం కోరుతూ స్థానిక తహశీల్దారు కార్యాలయం వద్ద ఒక రోజు రిలే నిరాహార దీక్షలు చేపట్టనున్నట్లు తాలూకా యూనిట్ ఎపిజెఎసి అధ్యక్ష, కార్యదర్శులు బికె.శర్మ, కె.సత్యానందం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యోగుల, ఉపాధ్యాయుల, కార్మికుల పెన్షన్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని ఈ రిలే నిరాహార దీక్షలు నిర్వహిస్తున్నామన్నారు.

నేరాలపై ప్రజలకు పోలీసుల అవగాహన

ప్రజాశక్తి-సామర్లకోట రూరల్

ఎటువంటి ప్రమాదాలకు నేరాలకు తావులేకుండా గ్రామస్తులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సామర్లకోట సిఐ కె.దుర్గాప్రసాద్ అన్నారు. గురువారం ఉండూరు గ్రామ సచివాలయం-1 వద్ద వారధి కార్యక్రమంలో భాగంగా ప్రజలకు అవగాహన కల్పించారు. రహదారి ప్రమాదాలు, సైబర్ క్రైమ్, 100 కాల్, 112 కాల్, దిశా యాప్‌ల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సత్యాడి ధనలక్ష్మి, ఉప సర్పంచ్ కొప్పిరెడ్డి రాధాకృష్ణ, ఎంపిటిసిలు, మహిళా పోలీస్, వాలంటీర్లు, సామర్లకోట ఎస్సై చిత్రాడ గోపాలకృష్ణ, ఎంపిటీసీలు గ్రామ పెద్దలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

దుస్తులు పంపిణీ చేస్తున్న అడబాల రత్నప్రసాద్

నిస్వార్థ సేవలకు ప్రతిరూపం చీకట్ల సూర్యనారాయణ

ప్రజాశక్తి-కాకినాడ రూరల్

నిస్వార్థంగా సేవలు అందించిన సూర్యనారాయణ త్యాగ గుణం ఎనలేనిదని రమణయ్యపేట మాజీ సర్పంచ్ అడబాల రత్నప్రసాద్ పేర్కొన్నారు. రమణయ్యపేట రాయుడుపాలెం అంగన్‌వాడీ కేంద్రంలో చీకట్ల సూర్యనారాయణ 80వ జయంతిని పురస్కరించుకుని వృద్ధులకు నూతన వస్త్రాలు, పాదరక్షలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అడబాల మాట్లాడుతూ స్వామి వివేకానంద బోధనాలను నేటి యువతకు అందించాలనే లక్ష్యంతో జిల్లావ్యాప్తంగా ఉన్న అన్ని కళాశాలలను, ఉన్నత పాఠశాలలను సందర్శించి స్ఫూర్తినిచ్చిన మహా మనిషి సూర్యనారాయణ అన్నారు. ఆర్మీ విశ్రాంత ఉద్యోగి ఎస్.శ్రీనగేష్, బాలల సంక్షేమాధికారి సిహెచ్.వెంకట్రావు, న్యాయవాది శ్రీలక్ష్మి, అంగన్వాడీ కార్యకర్త పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

సత్యదేవుని దర్శించుకున్న కలెక్టర్, ఎస్‌పి

ప్రజాశక్తి-అన్నవరం

జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా, ఎస్‌పి సతీష్ కుమార్ అన్నవరం సత్యనారాయణ స్వామిని గురువారం దర్శించుకున్నారు. వీరికి దేవస్థానం ఇఒ ఎస్.ఆజాద్ ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. స్వామివారి జ్ఞాపిక, ప్రసాదాన్ని అందజేశారు. అనంతరం కలెక్టర్, ఎస్‌పి అన్నవరం కొండపైకి వచ్చిన హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి శేష సాయిని మర్యాదపూర్వకంగా కలిశారు.

జిజిహెచ్‌లో షార్ట్ సర్క్యూట్ కలకలం

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రిలోని మెడిసిన్ విభాగంలో ఉన్న ఇన్సెంటివ్ కేర్‌లో గురువారం సాయంత్రం విద్యుత్ షార్ట్ సర్క్యూట్ జరిగింది. ఉన్న ఎసి నుంచి ఒక్కసారిగా మంటలు వచ్చాయి. ఆ విభాగం అంతా దట్టమైన పొగ ఆవరించింది. దీంతో చికిత్స పొందుతున్న రోగులు బెంబేలెత్తారు. వెంటనే అప్రమత్తమైన రోగుల బంధువులు హుటాహుటిన వారిని బయటకు తీసుకొచ్చి వరండాపై పడుకోబెట్టారు. పొగతో రోగులు ఇబంది పడ్డారు. సిబ్బంది మెయిన్ ఆఫ్ చేయడంతో అందరూ ఊపిరిపీల్చుకున్నారు. విషయం తెలుసుకున్న ఇన్‌ఛార్జి సూపరింటెండెంట్ ఎస్.వెంకటరెడ్డి సంఘటనా స్థలాన్ని చేరుకుని పరిశీలించారు. ప్రమాదం జరిగిన సమయంలో ఇన్సెంటివ్ కేర్‌లో 11 మంది చికిత్స పొందుతున్నారని, వారందరూ ప్రస్తుతం బాగానే ఉన్నారని తెలిపారు. ఎసికి మరమ్మతులు నిర్వహించి పునరుద్ధరిస్తామని తెలిపారు. రోగులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చికిత్స నిమిత్తం వేరే వార్డులకు తరలించామని తెలిపారు.

ఆసుపత్రి బయటికి వచ్చేసిన రోగులు

విజయవంతంగా వేసవి శిబిరాలు

ప్రజాశక్తి - సామర్లకోట రూరల్, పెద్దాపురం

సామర్లకోట కాలేజ్ గ్రౌండ్లో నిర్వహిస్తున్న సమ్మర్ క్యాంపు విజయవంతంగా కొనసాగుతోంది. ఈ సందర్భంగా ఫ్రెండ్స్ వాకర్స్ క్లబ్ సభ్యులు విప్పర్తి కొండలరావు మాట్లాడుతూ 30 రోజులు నుండి ఈ సమ్మర్ క్యాంపు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతీ రోజూ క్యాంపులో 70 నుండి 80 మంది బాల బాలికలు పాల్గొంటున్నారని తెలిపారు. పిల్లలకు అరటి పండ్లు, కోడిగుడ్లు, మజ్జిగ అందజేసిన దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ క్యాంపులో ఎండివి.ప్రసాద్, గిరి మాస్టారు, కెనడీ, మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు లింగం శివ, సైపుల్లా, అబ్బులు మాస్టర్, వాకర్స్ సభ్యులు బాలం సత్తిబాబు, కష్ణ, టి.శ్రీనివాస్, విప్పర్తి కొండల రావు,వాకర్స్ సభ్యులు పాల్గొన్నారు.

పెద్దాపురం శాఖా గ్రంథాలయంలో నిర్వహిస్తున్న వేసవి విజ్ఞాన శిబిరంలో గురువారం విద్యార్థులకు పాటలు పాడటంలో, కథలు చెప్పడంలో, పుస్తకాలు చదవడంలో అవగాహన కల్పించారు. గ్రంథాలయ అధికారి పాలంకి నాగరాజు ఆధ్వర్యంలో విద్యార్థులకు క్రాఫ్ట్ పోటీలు నిర్వహించారు. సిబ్బంది బుల్లయ్య, పాఠకులు పాల్గొన్నారు.

మాజీ ఎంఎల్ఎ దొమ్మేటికి ఘన నివాళి

ప్రజాశక్తి - తాళ్లరేవు

తాళ్లరేవు మాజీ ఎంఎల్ఎ దొమ్మేటి వెంకటేశ్వర్లుకు పలువురు గురువారం ఘనంగా నివాళులర్పించారు. స్థానిక లయన్స్ క్లబ్ హాల్లో వెంకటేశ్వర్లు సంస్మరణ సభ దొమ్మేటి అభిమానులు, అఖిలపక్షం, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా అఖిలపక్ష పార్టీ నాయకులు కుడుపూడి శివన్నారాయణ, టేకుమూడి ఈశ్వరరావు, మందాల గంగ సూర్యనారాయణ, టేకుమూడి లక్ష్మణరావు, ఉంగరాల వెంకటేశ్వరరావు, అత్తిలి బాబూరావు, ధూళిపూడి బాబి, కాశి లక్ష్మణస్వామి, బిళ్ళకుర్తి శ్రీనివాసరెడ్డి, పంపన రామకష్ణ, గోడి భాస్కరరావు తదితరులు దొమ్మేటి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా దొమ్మేటి సేవలను పలువురు కొనియాడారు.

దొమ్మేటికి నివాళులర్పిస్తున్న నాయకులు

ప్లాస్టిక్ రహిత ప్రపంచాన్ని నిర్మించాలి

ప్రజాశక్తి-కాకినాడ

ప్లాస్టిక్ రహిత ప్రపంచాన్ని నిర్మించాలని బాలవేదిక కన్వీనర్ నోరి బలరామకృష్ణ పిలుపునిచ్చారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా శాస్త్ర సాంకేతిక మండలి, సైన్స్ సిటీ ఆఫ్ ఎపి అధ్వర్యంలో జగన్నాథపురంలో గురువారం చిత్రలేఖన పోటీలు నిర్వహించారు.డ్రాయింగ్ ఉపాధ్యాయులు బి.శ్రీరామకృష్ణ పర్యవేక్షణలో ఈ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో 73 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బాలవేదిక కన్వీనర్ నోరి బలరామకృష్ణ మాట్లాడుతూ ప్లాస్టిక్ రహిత ప్రపంచాన్ని రూపొందించాల్సిన అవసరం ఉందన్నారు. జాతీయ బాలల సైన్స్ కాంగ్రెస్ జిల్లా సమన్వయకర్త కేసరి శ్రీనివాసరావు మాట్లాడుతూ జిల్లా గ్రంథాలయ సంస్థ సేవలు అభినందనీయమన్నారు. విద్యార్థుల్లో సజనాత్మకతను అభివద్ధి చేయడానికి ఈ వేసవి విజ్ఞాన శిబిరం సహకరిస్తుందన్నారు. లైబ్రేరియన్ కె.కిషోర్ మాట్లడుతూ ప్రతి విద్యార్థీ పర్యావరణ పరిరక్షణ పట్ల సహ కలిగి ఉండాలన్నారు.

వ్యవసాయానికి అధిక ప్రాధాన్యత

ప్రజాశక్తి - అంబాజీపేట



చెక్కు అందజేస్తున్న ఎంఎల్ఎ చిట్టిబాబు

రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయానికి రైతులకు ఇచ్చిన ప్రాధాన్యత ఏ ఇతర రాష్ట్రాలలో ఇవ్వలేదని ఎంఎల్ఎ కొండేటి చిట్టిబాబు అన్నారు. అంబాజీపేట వ్యవసాయ మార్కె ట్ యార్డ్ నందు గురువారం ఎడిఎ రామ్మోహనరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో రైతు భరోసా పిఎం కిసాన్ పథకం చెక్కులను పంపిణీ చేశారు. ఎడిఎ ఎస్‌జెవి.రామ్మోహనరావు మాట్లాడుతూ భూ యాజమానులకి కాకుండా కౌలు రైతులకు ప్రభుత్వం ఖరీఫ్ పెట్టుబడి కి రుణాలు అందిస్తుందన్నారు. నియోజకవర్గం లో 28,356 వేల మంది రైతులకు రూ.21 కోట్ల 30 లక్షలు రైతుల సంక్షేమానికి ప్రభుత్వం అందించారన్నారు.పి.గన్నవరం 8,846 మందికి రూ.6 కోట్ల 64లక్షలు, అంబాజీపేట 5,163 మందికి రూ.3 కోట్ల 87 లక్షలు, అయినవిల్లి 7వేల 65 మంది రైతులకి రూ.5 కోట్ల 63 లక్షలు, మామిడి కుదురు 6,847 మంది రైతు లకు రూ.5 కోట్ల 13 లక్షల అందజేశారు. కార్యక్రమంలో తహశీల్దార్ టి.మంగతాయారు, వ్యవసాయ అధికారి సిహెచ్‌డి.విజ య్ కుమార్, ఎ.కళ్యాణ్ సూర్య కుమార్, జిల్లా వ్యవసాయ మండలి సభ్యులు బొంతు రాజేంద్రప్రసాద్, సొసైటీ ఛైర్‌పర్సన్ దొమ్మేటి సత్యమోహన్, నియోజకవర్గ ఎఒలు, నాయకులు పాల్గొన్నారు.

క్రికెట్ టోర్నీ విజేతలకు బహుమతులు

ప్రజాశక్తి-రావులపాలెం

ట్రోఫీ నగదు బహుమతి అందజేస్తున్న ప్రముఖులు

రావులపాలెం ప్రభుత్వ కళాశాలల క్రీడా మైదానంలో చిన్నం తేజా రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా క్రికెట్ టోర్న మెంట్ ముగింపు కార్య క్రమం గురువారం జరిగిం ది. కొత్తపేట ఎంఎల్ఎ చిర్ల జగ్గిరెడ్డి, కలెక్టర్ హిమాన్షు శుక్లా, పి.గన్నవరం ఎంఎల్ఎ కొండేటి చిట్టిబాబు పాల్గొని విజేతలను అభినందించి ట్రోఫీ,నగదు బహుమతులు అందజేశారు. మొదటి బహుమతిగా ట్రోఫి రూ.50వేలు, ద్వితీయ బహుమతిగా రూ.30 వేలు అందజేశారు. టోర్నమెంట్ నిర్వా హకుడు చిన్నం తేజ రెడ్డిని అభినందించారు.

డిఇఒ కార్యాలయం ఎడిగా వెంకట్రాజు

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

డిఇఒ కార్యాలయ ఎడి(అసిస్టెంట్ డైరెక్టర్)గా ఉంగుటూరి వెంకట్రాజు గురువారం ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు. ఆయన కాకినాడ జిల్లా విద్యా శాఖ కార్యాలయంలో ఎడిగా పనిచేస్తూ బదిలీ రాజమహేంద్రవరం వచ్చారు. ఇప్పటి వరకూ ఇక్కడ ఎడిగా పనిచేసిన కె.సుబ్బారావు కాకినాడ కార్యాలయానికి బదిలీపై వెళ్లారు. ఉద్యోగ బాధ్యతలను స్వీకరించిన వెంకట్రాజును డిఇఒ ఎస్.అబ్రహాం, ఎడి ఛాయాదేవి, సూపరింటెండెంట్లు ఉమామహేశ్వరరావు, రాజకుమారి, డివైఇఒ ఎం.తిరుమలదాస్, అర్బన్ రేంజ్ డిఐ బి.దిలీప్‌కుమార్, కడియం ఎంఇఒ లజపతి రాయ్, జిల్లా విద్యా శాఖ కార్యాలయ సిబ్బంది సూర్యనారాయణరాజు, శ్రీనివాస్ తదితరులు అభినందించారు.

పాలతో మెరుగైన ఆరోగ్యం

ప్రజాశక్తి-నల్లజర్ల

ప్రతి రోజూ గ్లాసు పాలు తాగితే ఆరోగ్యానికి ఎంతో మేలు అని నల్లజర్ల ప్రభుత్వాసుపత్రి వైద్యాధికారి డాక్టర్ తెల్లం గంగాధరరావు అన్నారు. ప్రపంచ పాల దినోత్సవం సందర్భంగా గురువారం, ఆయన మాట్లాడారు. పాల ప్రాధన్యత, పోషకవిలువల గురించి వివరించారు. పుట్టిన వెంటనే తీసుకునే తొలి ఆహారం పాలే అని అన్నారు. పాలలో కాల్షియం పుష్కలంగా ఉంటుందన్నారు. శరీరాన్ని దఢత్వానికి పాలు దోహదం చేస్తాయన్నారు. పాల ప్రాముఖ్యతను దష్టిలో పెట్టుకొని ప్రతీ సంవత్సరం జూన్ ఒకటో తేదీన ప్రపంచ పాల దినోత్సవాన్ని జరుపుకుంటున్నారు. ఈ సంవత్సరం 2023 ప్రపంచ పాల దినోత్సవ నినాదంగా "అందరికీ పౌష్టికాహారం, జీవనోపాధిని అందించి పర్యావరణం కాపాడుదాం!". నినాదాన్ని ముందుకు తీసుకెళ్లాలన్నారు. పిల్లల ఎదుగుదలకే కాకుండా రోగులు త్వరగా కోలుకోవడానికి, వృద్ధులు సత్తువ కోల్పోకుండా ఉండటానికి పాలను మించిన పోషక పానీయం ఏదీ లేదనానద్రు.రక్తహీనత నుంచి రక్షణకు పాలు ఎంతగానో దోహద పడతాయి అన్నారు.

సచివాలయ భవనాలు ప్రారంభం

ప్రజాశక్తి-కోటనందూరు

అల్లిపూడిలో గురువారం రోడ్లు భవనాల శాఖ మంత్రి దాడిశెట్టి రాజా నూతనంగా నిర్మించిన సచివాలయ భవనాలను ప్రారంభించారు. రూ.80 లక్షలతో నిర్మించిన రెండు సచివాలయాలను ఆయన ప్రారంభించారు. గ్రామ స్వపరిపాలన సచివాలయాలతోనే సాధ్యమని గతంలో ఎన్నడూ లేని విధంగా గ్రామంలో ఉన్న అన్ని సమస్యలను గ్రామంలోనే పరిష్కరించే దిశగా సచివాలయ వ్యవస్థను ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టినట్లు చెప్పారు. గత ప్రభుత్వంలో గ్రామాల్లో సమస్యలను దూర ప్రాంతంలో ఉన్న మండల కేంద్రాలకు వెళ్లి సమస్యల పరిష్కారాల కోసం తిరుగుతూ ధనాన్ని, సమయాన్ని వథా చేసుకునే వారని చెప్పారు. ఇప్పుడా పరిస్థితి లేదన్నారు. గ్రామస్థాయి నుండి విద్య, వైద్యం ఆరోగ్యం, పరిశుభ్రత కోసం ప్రత్యేకమైన ప్రణాళికతో అత్యధికమైన నిధులు కేటాయిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి లగుడు శ్రీనివాసు, వైసిపి మండల కన్వీనర్ చింతకాయ చినబాబు, వైస్ ఎంపిపి బొంటుపల్లి గంగాధర్, గొర్ల రామచంద్రరావు, లాలం బాబ్జి, చింతకాయల మాలతి మాలతి, కొరుప్రోలు కృష్ణ, సుర్ల రాజు, సుర్ల రాంబాబు, చింతకాయల చిట్టిబాబు పాల్గొన్నారు.

లయన్స్ వ్యవస్థాపకుడు మెల్విన్ జోన్స్‌కు ఘన నివాళి

ప్రజాశక్తి-కాకినాడ రూరల్

లయన్స్ క్లబ్ వ్యవస్థాపకుడు మెల్విన్ జోన్స్ వర్ధంతి సందర్భంగా గురువారం అడబాల రత్న ప్రసాద్ ఆయనకు ఘనంగా నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ మెల్విన్ జోన్స్ దయాగుణం, ఆకర్షణీయ వ్యక్తిత్వం, ఉన్నత లక్ష్యం, నిస్వార్థ సేవా తత్వం కారణంగా ఆయన నాటిన విత్తనమైన లయన్స్ క్లబ్ నేడు మహా వక్షమై సేవా శాఖలుగా విస్తరించిందన్నారు. శతాబ్ద కాలంగా నిరుపేదలకు నీడ నిచ్చే స్థితికి చేరడం గొప్ప విశేషమన్నారు. ప్రతిష్టమైన నియమ నిబంధనల పునాదుల మీద ఏర్పడిన లయన్స్ క్లబ్ నేడు ప్రపంచవ్యాప్తంగా అతిపెద్ద సేవా సంస్థగా సేవలు అందిస్తుందన్నారు. ప్రపంచవ్యాప్తంగా 207కు పైగా దేశాల్లో 46 వేలకు పైగా క్లబ్బులతో 1.4 మిలియన్ల సభ్యులతో అనునిత్యం జనహిత సేవా కార్యక్రమాలను నిర్వహిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్.శ్రీనగేష్, రాఘవరావు, చంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

యానాం వార్తలు

కలైమామణి అవార్డులకు దరఖాస్తుల స్వీకరణ

ప్రజాశక్తి - యానాం

యానాంలో వివిధ రంగాల్లో విశేష ప్రతిభ కనబరుస్తున్న వారి నుంచి 2022-23 ఏడాదికి పుదువై కలైమామణి అవార్డుల కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు పుదుచ్చేరి డిపార్ట్మెంట్ ఆఫ్ ఆర్ట్ అండ్ కల్చర్ డైరెక్టర్ వి.కళై పెరుమాల్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా సాహిత్యం, సంగీతం, డ్రామా, నత్యం, ఫైన్‌ఆర్ట్స్, శిల్పం అండ్ ఫోక్ ఆర్ట్స్ (తెలుగు, తమిళం, మళయాళం) రంగాల్లో రాణిస్తున్న వారు దరఖాస్తులు చేసుకోవచ్చన్నారు. దరఖాస్తుదారులు పుదుచ్చేరి నివాసితులై ఉండాలని లేదా అయిదేళ్లకు తక్కువ కాకుండా రెసిడెన్స్ కలిగి ఉండాలన్నారు. సంబంధిత దరఖాస్తులను రీజినల్ అడ్మినిస్ట్రేటర్ యానాం వారికి ఈ నెల 15లోగా అందజేయాలని కోరారు.

నేడు దరియాలతిప్పలో వైద్య శిబిరం

ప్రజాశక్తి - యానాం

దరియాలతిప్పలోని స్థానిక కెఆర్.నారాయణన్ ప్రభుత్వ హైస్కూల్లో ఈ నెల 2న శుక్రవారం ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించనున్నట్లు ఎంఎల్ఎ గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ గురువారం ప్రకటనలో తెలిపారు. 4న కనకాలపేట కేవీఏన్ ప్రభుత్వ హైస్కూల్లో వైద్య శిబిరాలు కొనసాగుతాయన్నారు. ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, శిబిరానికి వచ్చేవారు తప్పనిసరిగా ఆధార్ కార్డు తీసుకురావాలని కోరారు. ఆయా శిబిరాలకు ఓఎన్‌జిసి, ఈస్ట్రన్ ఆఫ్ షోర్ కాకినాడ, ఇనోదయ ఆసుపత్రి, లయన్స్ క్లబ్, పిల్లారాయ తదితరులు సహకారాలు అందిస్తున్నారన్నారు.

ఫైనల్స్‌కు కెవిఆర్, రామ యూత్ జట్లు

ప్రజాశక్తి - యానాం

పుదుచ్చేరి క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సియాచెమ్ 2023 ట్రోఫీ క్రికెట్ టోర్నమెంట్ స్థానిక మెట్టకూరు ప్రభుత్వ హైస్కూల్ మైదానంలో పది రోజులుగా నిర్వహిస్తున్నారు. ఈ టోర్నీలో మొత్తం పది జట్లు పోటీ పడగా దానిలో కెవిఆర్, రామ యూత్ ఎ టీములు ఫైనల్స్‌కు చేరుకున్నాయని అసోసియేషన్ అధ్యక్షుడు సుమన్ బాబు తెలిపారు.

త్యాగశీలి హెలెన్ కెల్లర్

కాకినాడ రూరల్ : అంధుల సేవకు తన జీవితాన్ని అర్పించిన హెలెన్ కెల్లర్ త్యాగశీలి అని ఆర్మీ విశ్రాంత ఉద్యోగి ఎస్.శ్రీ నగేష్ పేర్కొన్నారు. సర్పవరం జంక్షన్‌లో బోట్ క్లబ్ వాకర్స్ సంఘం ఆధ్వర్యంలో గురువారం హెలెన్ కెల్లర్ వర్థంతి సందర్భంగా ఆమెకు ఘనంగా నివాళులర్పించారు. చిన్నతనంలోనే చూపు, వినికిడి, మాట పోగొట్టుకున్న హెలెన్ కెల్లర్ పట్టుదలతో బ్రెయిలీ లిపిలో విద్యాభ్యాసం పూర్తి చేశారన్నారు. తన అద్భుత మానసిక శక్తితో ప్రపంచ దేశాలు అన్నిటిని ఆకట్టుకుని వికలాంగుల సేవా కేంద్రాలను ఎల్లడలా నెలకొల్పారని అన్నారు. ఈ సందర్భంగా అడబాల రత్న ప్రసాద్ సౌజన్యంతో వికలాంగులకు నూతన వస్త్రాలు పంపిణీ చేశారు.

బాలలే మానవజాతికి ముఖ్యమైన ఆస్తి

ప్రజాశక్తి-కాకినాడ రూరల్

మానవజాతికి బాలలే ముఖ్యమైన ఆస్తి అయినందున పిల్లల ప్రాముఖ్యతను గుర్తించి వారి శ్రేయస్సును ప్రోత్సహించాలని బాలల సంక్షేమ అధికారి సిహెచ్.వెంకట్రావు పేర్కొన్నారు. రమణయ్యపేట, రాయుడుపాలెం అంగన్‌వాడీ కేంద్రంలో బోట్ క్లబ్ వాకర్స్ సంఘం ఆధ్వర్యంలో అంతర్జాతీయ బాలల రక్షణ దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. పేదరికం, విద్య, ఆరోగ్య సంరక్షణ వంటి ప్రపంచవ్యాప్తంగా పిల్లలను ప్రభావితం చేసే సమస్యలపై దష్టిని కేంద్రీకరించడానికి 1925 నుండి జూన్ 1న అంతర్జాతీయ బాలల సంరక్షణ దినోత్సవంగా జరుపుకుంటున్నామన్నారు. జాతి, రంగు, మతం, లింగం లేదా సామాజిక మూలంతో సంబంధం లేకుండా ఆప్యాయత, ప్రేమతోబాటు ఆహారం, వైద్య సంరక్షణ, విద్య మరియు అన్ని రకాల దోపిడీ నుంచి రక్షణ పొందే హక్కు బాలలకు ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో అడబాల రత్నప్రసాద్, ఎస్.శ్రీనగేష్, బోట్ క్లబ్ వాకర్ వ ద్మా వ తి తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి కూలీల సమక్షంలో పుట్టినరోజు వేడుక

ప్రజాశక్తి - ఉంగ్రాజవరం

మండలంలోని తాడిపర్రుకు చెందిన చిన్నారులు కత్తుల శరణ్య, నిహితల పుట్టినరోజు వేడుక గురువారం గ్రామంలో ఉపాధి హామీ కూలీల సమక్షంలో నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారుల తల్లిదండ్రులు రవిబాబు, జ్యోతిరత్నం మాట్లాడుతూ రణగొణ ధ్వనుల మధ్య కంటే, ప్రశాంతంగా పొలాల మధ్య కూలీలతో తమ చిన్నారుల జన్మదినోత్సవాన్ని నిరాడంబరంగా జరుపుకోవడం తమకెంతో ఆనందాన్నిచ్చిందంటున్నారు. పొలాలలో పంట బోదె పూడికతీత పనులు చేస్తున్న వారి మధ్య కేక్ కట్ చేసి, వారికి స్వీట్లు, మజ్జిగ పంపిణీ చేశారు. చిన్నారులను ఉపాధి కార్మికులు హ్యాపీ బర్త్ డే అంటూ ఆశీర్వదించారు.

కూలీలకు స్వీట్లు పంచుతున్న చిన్నారులు

పంచాయతీ కార్యదర్శికి సత్కారం

ప్రజాశక్తి- కడియం

మండలంలోని దుళ్ల పంచాయతీ ఇన్‌ఛార్జ్ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్న భీమాల సరోజరాణి డాక్టరేట్ పట్టా పొందిన విషయం విదితమే. ఈ సందర్భంగా కార్యదర్శికి పంచాయతీ తరపున సత్కారం చేశారు. సర్పంచ్ కొండపల్లి పట్టియ్య, ఉప సర్పంచ్ తోకల శ్రీనివాస్ పూలమొక్కను అందజేసి, శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి గ్రామ అధ్యక్షుడు తాతపూడి బాబి, ఎంపిటిసి మాజీ సభ్యులు తోకల వీరవెంకట్రావు, వార్డు సభ్యులు, సచివాలయ ఉద్యోగులు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

'వారధి'తో సురక్షితమైన సమాజం

కోటనందూరు : వారధి కార్యక్రమం ద్వారా సురక్షితమైన సమాజాన్ని నిర్మించవలసిన బాధ్యత అందరిపైనా ఉందని తుని పట్టణ సిఐ ఎం. నాగ దుర్గారావు అన్నారు. గురువారం తుని పట్టణంలో ఆమోజీపేట ప్రాంతంలో వారధి కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రజలు, ప్రభుత్వము సమన్వయంతో పని చేసే దొంగతనాలు రోడ్డు ప్రమాదాలు, నివారించాలని అన్నారు. దొంగతనాల నివారణ కొరకు ప్రజలకు తగు జాగ్రత్తలను సూచనలు తెలియజేశారు. పిల్లలకు బైకులు, కార్లు ఇవ్వడం వల్ల అవగాహన లేని డ్రైవింగ్ రేస్, డ్రైవింగ్ వల్ల తరచూ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని రోడ్డు ప్రమాదాల వల్ల కుటుంబాలు విచ్ఛిన్నమవుతున్నాయని అన్నారు. మహిళలు, మైనర్ బాలికలపైనా లైంగికదాడులు ఎక్కువగా జరుగుతున్నాయని వాటిని అరికట్టడానికి తీసుకోవలసిన సలహాలను మహిళలకు తెలియజేశారు.

అపరిశుభ్రమైన తాగునీటిపై చర్యలు శూన్యం

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

నెల రోజులు కాకినాడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ప్రజలకు అప్రశుభ్రమైన తాగునీరు సరఫరా అవుతున్నా అధికారులు, ప్రజా ప్రతినిధులలో ఎటువంటి చర్యలు చేపట్టలేదని కాకినాడ సిటీ మాజీ ఎంఎల్ఎ వనమాడి కొండబాబు విమర్శించారు. దుమ్మల పేట, పర్లోపేట, సంజయ్ నగర్, పలు ప్రాంతాల్లో నెలరోజుల కాలంగా అపరిశుభ్రమైన తాగునీటి సరఫరాపై స్థానిక మహిళలు గురువారం నిరసన తెలిపారు. సమాచారం తెలుసుకున్న మాజీ ఎంఎల్ఎ వనమాడి కొండబాబు సంఘటన స్థలానికి చేరుకొని సమస్య పరిష్కారం అధికారులతో మాట్లాడారు. అనంతరం కొండబాబు మాట్లాడుతూ గత సంవత్సరం ఇదే ప్రాంతంలో అపరిశుభ్రత తాగునీరుతో అనేకమంది డెంగీ బారిన పడ్డారన్నారు. ఎంఎల్ఎ ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి గత నెల మే 5న రాజీవ్ గృహకల్ప అపార్ట్మెంట్ నందు గడప..గడపకూ తిరుగుతూ నగరంలో అపరిశుభ్రత తాగునీరు సరఫరా అవుతుందని నా దృష్టికి వచ్చిందని దీనిపై అధికారులతో మాట్లాడానని చెప్పారన్నారు.రెండు రోజుల్లో ఈ సమస్య పరిష్కరిస్తామన్నారు. మరలా మే 7 న అదే ప్రాంతంలో గడప..గడపకూ తిరుగుతూ తాగునీరు మురుగునీరుగా వస్తోందని స్థానికులు తెలపగా ఆ సమస్యను పరిష్కరించి శుభ్రతమైన నీరు అందిస్తామని అబద్ధాలు పలికి వెళ్లిపోయారన్నారు. నెల రోజులు కావస్తున్నార నేటికీ సమస్యకు పరిష్కారం కాలేదన్నారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు తుమ్మల సునీత రమేష్, ఓమ్మి బాల కామేశ్వరరావు, తుమ్మల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

పాస్‌పోర్టు పోయినది

తూర్పు గోదావరి జిల్లా, చాగల్లు మడలం, మీనానగరం గ్రామమునకు చెందిన వాక రత్నకుమారి, భర్త: వాక రమేష్ అనే నాకు **పాస్‌పోర్టు నెంబరు S8818848 కలదు.** మా ఇంటి దగ్గర నుండి చాగల్లు జిరాక్సు నిమిత్తం వెళ్ళుచుండగా మార్గమధ్యలో పడిపోయినది. దొరికినవారు ఈ క్రింది అడ్రసుకు తెలియజేయగలరు.

వాక రత్నకుమారి
భర్త: రమేష్, హౌస్ నెం. 15-109,
మీనానగరం గ్రామం, చాగల్లు మండలం,
తూ॥గో॥జిల్లా. సెల్: 93917 97163

ఇంటి స్థలానికి సంబంధించిన దస్తావేజు పోయినది

అంబేద్కర్ కోనసీమ జిల్లా, మండపేట మండలం, ద్వారపూడి పంచాయతీలో వున్న వేములపల్లి గ్రామ కాపురస్తులైన నాగం వీర్రాజు గారి కుమారుడు నాగం భాస్కర్రావు గారు తెలియపర్చునది ఏమనగా, ది. 21-11-2022వ తేదీన నేను వేములపల్లి నుండి మండపేట బైకుపై జిరాక్సులు తీయుటకు వెళ్ళుచుండగా పడిపోయినది. దస్తావేజు నెం. 1168/2000, Dt. 16-8-2000 గల ఒరిజినల్ దస్తావేజు పడిపోయినది. కావున ఎవరికైనా దొరికిన యెడల ఈక్రింది అడ్రసుకు తెలియజేయగలరు.

నాగం భాస్కర్రావు
వేములపల్లి, సెల్: 98494 52963

దస్తావేజు పోయినది

మంగం ప్రమీల, W/o. రవికుమార్ అను నాకు చెందిన ది. 19-07-2008, ద.నెం. 2432/2008 రుగా వట్టిప్రోలు సుశీలాదేవి గారి నుండి దఖలుపడిన రిజిస్ట్రర్డు దానపట్టా శెటిల్‌మెంటు దస్తావేజు ది. 23-05-2023 సం॥రం తేదీన పిఠాపురం మా ఇంటి నుండి ఉప్పాడ సెంటర్‌లో జిరాక్సు సెంటర్‌కు జిరాక్సు తీసుకొను నిమిత్తం ఒరిజినల్ దస్తావేజును కవరులో పెట్టుకొని వెళ్ళుచుండగా జిరాక్సు సెంటర్ దగ్గరకు వచ్చి చూసుకొను సరికి దారిలో ఎక్కడో పడిపోయినది. చుట్టప్రక్కలా ఎంత వెదికినను కనిపించలేదు. దొరికినవారు ఈక్రింది అడ్రసుకు అందజేయగలరు.

వివరములకు: **మంగం ప్రమీల**
W/o. రవికుమార్, డో.నెం. 9-1-44 రు
పిఠాపురం, సెల్: 8500252673

FAMILY COURT AT THIRUVALLUR

H.M.O.P.No. 249 of 2022

S. Manju
No.4, S.K Garden, Ramakrishna Nagar, Putlur, Thiruvallur Dt -602025.
...Petitioner

Vs

Nowdurai Yesu Babu
D No.6-122, Kesavadasupalem post, Sakhinetipalli, Mandal East Godavari–533252.
....Respondent

To,
Nowdurai Yesu Babu (Respondent)
D No.6-122, Kesavadasupalem post, Sakhinetipalli, Mandal East Godavari–533252.

Please take notice that OP 249/2022 will be posted for your appearance on 07.06.2023 at 10.30 AM. Kindly present before the Family Court at Thiruvallur without fail. If you fail to appear on the said hearing date, the matter will be decided in your absence.

Mr. R. Thendral
Mr. A. Thamarai Kannan
(Counsel for Petitioner)

గ్రామపంచాయతీ కార్యాలయము, ముంగండపాలెం
పి.గన్నవరం మండలం, డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా

ఆర్.సి. నెం.2/2023 **టెండరు ప్రకటన** తేది.01-06-2023

డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, పి.గన్నవరం మండలం, ముంగండపాలెం గ్రామపంచాయతీకి 2023-2024 సంవత్సరమునకు కావలసిన ఈ క్రింది తెలియజేసిన సామాన్లు సరఫరా చేయుటకు సీల్డు టెండర్లు ది. 05-6-2023 సం॥రం తేదీ సోమవారము గం॥ 2.00ల వరకు స్వీకరించి అదేరోజు మధ్యాహ్నం గం॥ 3-00 లకు హాజరు కాబడిన టెండరుదారుల సమక్షంలో సీల్డు టెండర్లు తెరవబడును. టెండరు ధరావత్తులకు, ఇతర వివరములకు గ్రామపంచాయతీ కార్యాలయము పనిచేయు వేళలలో తెలుసుకొనవచ్చును.

వ.నెం.	టెండరు వివరములు	కాలపరిమితి	ధరావత్తు
1.	పబ్లిక్ హెల్త్ సామాన్లు, ముగ్గు, బ్లీచింగ్, ఫినాయిల్, సోడియం హైపో క్లోరైడ్ వగైరా	1-4-2023 నుండి 31-3-2024	200/-
2.	వీధి లైట్లు విడిభాగములు	1-4-2023 నుండి 31-3-2024	100/-
3.	C.P.W.S. స్కీము విడిభాగములు	1-4-2023 నుండి 31-3-2024	100/-
4.	స్టేషనరీ సామాన్లు & బుక్స్ & ఫారములు	1-4-2023 నుండి 31-3-2024	100/-

షరతులు: ప్రజా ఆరోగ్య సామాగ్రి డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా ప్రభుత్వం వారు ఆమోదించిన రేట్లకు లోబడి సరుకు సరఫరా చేయవలెను.

శ్రీ శృంగవరపు లక్ష్మణరావు
సర్పంచ్, గ్రామపంచాయతీ, ముంగండపాలెం

సం/- బి.వి.వి.సత్యనారాయణ
పంచాయతి కార్యదర్శి, గ్రామపంచాయతీ, ముంగండపాలెం